Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation

RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 10 ఆదివారం సంపుటి : 28 సంచిక : 267

# ఆక్రమణల తొలగింపు లో అక్రమాలు




## - ఏ పద్ధతిలో ఎంక్రోచ్మెంట్ చేశారో చెప్పగలరా?
## - మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

(అగ్ని ప్రతినిధి,మార్కాపురం) మార్కాపురం పట్టణంలో ఇటీవల ఆక్రమణల తొలగింపు విషయంలో అధికారులు పక్షపాత ధోరణి తో వ్యవహరించారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు ధ్వజమెత్తారు.శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి కోసం, ట్రాఫిక్ క్రమ బద్దీకరణ కోసం, ఆక్రమణల తొలగింపుకు మేము అభ్యంతరం చెప్పమని అన్నారు. కాలువలు హద్దుగా తీసుకొని ఎంక్రోచ్మెంట్ చేశారా? ప్రభుత్వ భూమిని గుర్తించి ఎంక్రోచ్మెంట్ చేశారా ? స్పష్టత ఇవ్వాలన్నారు. కాలువలను హద్దుగా చేసుకుంటే కాలువలు దాటి లోపలికి వెళ్లి బిల్డింగ్ ఎందుకు కూల్చారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఇక్కడ మీరు పార్టీలను దృష్టిలో పెట్టుకొని కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు అనేది ప్రజలందరూ గుర్తించారని ఈ సందర్భంగా రాంబాబు పేర్కొన్నారు.సబ్ కలెక్టర్, కమిషనర్ ఇతర అధికారులు ఈ విషయంలో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రెస్మీట్లో రాజకీయాలకు అతీతంగా ఎంక్రోచ్మెంట్ చేశామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నా వెంట వస్తే ఎక్కడెక్కడ ఎంక్రోచ్మెంట్ జరగలేదు, ఎక్కడెక్కడ ఎంక్రోచ్మెంటు జరగాల్సిన దానికన్నా ఎక్కువ జరిగిందో చూపిస్తానని స్పష్టత ఇచ్చారు. మునిసిపల్ కౌన్సిల్ తో చర్చించకుండా ఎలా ఎంక్రోచ్మెంట్ చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు.ఎంక్రోచ్మెంట్ వల్ల నష్టపోయిన చిరు వ్యాపారులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపించాలని కోరారు. సెల్లార్ లలో పార్కింగ్ పెట్టాలని ఎమ్మెల్యే కందుల అన్నారు.మా లాడ్జి సెల్లార్ ఎంక్రోచ్మెంట్ లో లేదు, నిబంధనల ప్రకారం సక్రమంగా ఉన్నా, కాలువ పై ర్యాంప్ ఎలా పగులగొట్టారు అని నిలదీశారు. మునిసిపల్ కమీషనర్, సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద కాల్వపై ఉన్నాయి కదా ? అవి ఎందుకు తొలగించలేదో చెప్పండి అని అడిగారు.

వెలుగొండ ప్రాజెక్టు విషయంలో...

వెలుగొండ ప్రాజెక్టు విషయంలో ఎమ్మెల్యే కందుల కు ఒక్కటే చెపుతున్నా.. మీరు

2లో

# ఆరు కాదు 60 కేసులు పెట్టుకోండి..!

## - అక్రమ కేసులకు భయపడే ప్రసక్తి లేదు
## - ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 09): రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని అక్రమాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తి లేదని, ఆరు కాదు 60 కేసులు పెట్టుకోండి అంటూ తాటిపర్తి చంద్రశేఖర్ సవాల్ విసిరారు. పట్టణం లోని ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన జరుగుతుందని జరుగుతున్న అక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా, మహిళలు అనే విచక్షణ మరచి అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ఆగస్టులో

2లో

# శ్రీశైలానికి సీ ప్లేన్ ఏర్పాటు అదృష్టంగా భావిస్తున్న

### - సీఎం చంద్రబాబు నాయుడు




(అగ్ని ప్రతినిధి, శ్రీశైలం)విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం కి సీ ప్లేన్ ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం ఆయన సీప్లేన్ ను ప్రారంభించి, అందులో ప్రయాణించి శ్రీశైలం చేరుకున్నారు. అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. తదనంతరం ఏర్పాటు చేసిన

2లో

## ఆక్రమణల తొలగింపు లో అక్రమాలు

మొదటి పేజీ తరువాయి


అధికారుల వద్ద నుండి పూర్తి సమాచారంతో వస్తే బహిరంగ చర్చకుతాను సిద్ధం గా ఉన్నానని తెలిపారు.

**భూ ఆక్రమణలపై...**

గత ప్రభుత్వంలో దేవాలయాల భూములు, ఇతర భూములు ఆక్రమించుకున్నారని మా పార్టీ మీద నిందలు వేస్తున్నావు. ఇప్పుడు మీ కూటమి ప్రభుత్వంఅధికారంలో ఉంది కదా.. ఎవరైతే భూములు ఆక్రమించుకున్నారో వారిపై కేసులు పెట్టండి. ప్రజలకు న్యాయం చేయండి అని పిలుపునిచ్చారు. తప్పు చేస్తే మా పార్టీ కార్యకర్తలైన మందలించడానికి సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు. మా పార్టీలో ఎవరైనా పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే, ప్రజా ద్రోహులుగా మిగిలితే పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని తీవ్ర స్వరంతో పేర్కొన్నారు. పదేపదే మా పార్టీ మీద బురద చల్లడం కాకుండా అధికారంలో ఉన్న మీరు గత ప్రభుత్వంలో తప్పులు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రజలకు న్యాయం చేయాలని హితవు పలికారు.

**మెడికల్ కాలేజీ విషయంలో...**

ఈ ప్రభుత్వం మెడికల్ కాలేజీ పూర్తి చేస్తే సంతోషిస్తాం అని అన్నా రాంబాబు అన్నారు. మేం ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తే, మీ ప్రభుత్వం పిపిపి పద్దతిలో కాలేజీ నిర్వహిస్తాం అని అంటున్నారు,దీని ప్రకారం ఎంతమంది విద్యార్థులు నష్టపోతున్నారో గమనించాల్సిన అవసరం ఉందని అన్నారు.విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఎంపిపి కృష్ణారెడ్డి, తర్లుపాడు ఎంపీపీ సుబ్బారెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ షంషీర్ ఆలీబేగ్, మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ మహిళా నాయకురాలు పోరుమామిళ్ళ విజయలక్ష్మి, కౌన్సిలర్లు ముంగమూరి శ్రీనివాస్,కొత్త కృష్ణ, బుశ్శెట్టి నాగేశ్వరరావు, సిరాజ్,షేక్షా,పార్టీ నాయకులు రవి, ఉత్తమ్ గుంటక చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 42 సంవత్సరాల కష్టాన్ని గుర్తించరా?

### - టీడీపీ అధినేత కు గునుపూడి ఆవేదన

అగ్ని న్యూస్, పొదిలి (నవంబర్ 09):తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు విలువ లేదని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ సతీమణి గునుపూడి మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. గత 42 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీని అంటిపెట్టుకొని ఎన్నో కష్టాలు,ఒడిదుడుకులు ఎదుర్కొని ఉన్నామన్నారు క్లిష్ట పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ వెన్నంటే ఉండి, ఎంతో ఓర్పుతో కార్యకర్తలకు ధైర్యం చెప్పి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన తన భర్త గునుపూడి భాస్కర్ కు నామినేటెడ్ పదవుల లో సముచిత స్థానం కల్పించలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు, మాకు అత్యంత ఆప్తుడైనా, పార్టీ కోసం నిబద్ధతతో పని చేసి, మార్కాపురం ఎమ్మెల్యే గా కందుల నారాయణరెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆరు కాదు 60 కేసులు పెట్టుకోండి..!

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ అనుకూల పత్రికలో మీడియాలో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలోవిచ్చలవిడిగా పేకాట క్లబ్బులు నడుస్తున్నాయని అందుకు అనంతపురం జిల్లా కు చెందిన ఒక శాసనసభ్యులు రాష్ట్ర నాయకులు సైతం సంప్రదించానని ప్రకటనలు చేసి ఉన్నారు అన్నారు. అందుకు అనుగుణంగానే గుంటూరు, విజయవాడ, అమరావతి ప్రాంతం లో పేకాట క్లబ్బులు నడుస్తున్నాయన్నారు. అందుకు తాను మాట్లాడిన మాటలకు కేసులు నమోదు చేసినట్లు వివరించారు. కానీ తాము ప్రశ్నిస్తున్నామంటే అధికార ప్రభుత్వం తప్పు చేసినట్టు కాదా అని ఆయన ప్రశ్నించారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలో వైఎస్ఆర్సిపికి చెందిన వారిని అరెస్టులు చేస్తున్నారని అంటే వారికి ప్రభుత్వం భయపడుతున్నట్లు తెలిపారు. కూటమీ ప్రభుత్వం ఎంత మందిని అరెస్టు చేసిన భయపడే ప్రసక్తి లేదన్నారు. వైయస్సార్ సీపీకి చెందిన వారికి సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన వారికి నోటీసులు పంపుతున్నారని కానీ నియోజకవర్గంలో తన వ్యాఖ్యలకు అధికార పార్టీకి చెందిన కొందరు అసభ్యంగా అ సందర్భంగా వ్యాఖ్యలు చేస్తున్నారని వారికి ఎందుకు నోటీసులు పంపడం లేదు వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదంటూ ప్రశ్నించారు. అంటే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మాత్రమే ఆలోచనలో అధికార ప్రభుత్వం ఉందన్నారు. పై స్థాయి అధికారుల నుండి తమకు ఒత్తులు వస్తున్నాయని పోలీసు వర్గాలు తెలియ జేస్తున్నారని పై స్థాయి వర్గాలు ఎవరు ఆ పైస్థాయి నాయకులు ఎవరో పోలీస్ వర్గాలు తెలియ జేయాలన్నారు. పోలీసులు సైతం న్యాయపరంగా విధులు నిర్వహించాలని ఒక పార్టీకి కొందరు నాయకులకు కొమ్ము కాస్తే ప్రజలు అసహ్యించుకుంటారన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఇదే పరిస్థితి నెలకొని ఉందని ఆయన తెలిపారు.అధికార పార్టీకి చెందిన పదిమందికి మేలు చేయడానికి 11 వ వ్యక్తి ప్రయత్నాలు చేస్తున్నారని విషయం ఇప్పటికే నియోజకవర్గ ప్రజలకు తెలిసిందన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ దళారులను ఏర్పాటు చేసుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని సాక్షాత్తు అదే పార్టీకి చెందిన నాయకులు సమావేశాలు నిర్వహించిన విషయం నియోజకవర్గ ప్రజలు ఇంకా మరువ లేదన్నారు. ఒక్క పోస్టుకు లక్షన్నర దబ్బులు చేస్తున్నారని ఆరోపిస్తే అందుకు సమాధానం లేదన్నారు. అక్రమ ఇసుక రవాణా, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ట్రాక్టర్ మట్టి ?100 వసూలు చేస్తున్న విషయం నిజమా అబద్ధమా అన్నారు. నియోజకవర్గంలో ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఎంతమంది చిరు ఉద్యోగుల ఉసురు పోసుకున్నారు ఎంతమంది డీలర్లను తొలగించారు ఎంతమంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించారో ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు. నియోజకవర్గంలో ప్రస్తుతం ఆ పార్టీలో మూడు గ్రూపులుగా విడిపోయి కేవలం అక్రమ లావాదేవీల గ్రూపు మాత్రమే ఇన్చార్జి వెంట నడుస్తున్నారు అన్నారు. ఆ పార్టీలో న్యాయబద్ధంగా నిజాయితీగా ఉన్న నాయకులు కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్న విషయం ప్రతి ఒక్కరికి విధితమే అన్నారు.నియోజకవర్గంలో గడిచిన ఐదునెలల కాలంలో భారీగా రేషన్ బియ్యం పట్టుబడిందని అది ఎక్కడి నుండి వచ్చాయో నిజాయితీగా చెప్పే దమ్ము ధైర్యం ఇన్చార్జికి ఉందా అంటూ ఆయన ప్రశ్నించారు.. నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తే ఆ పార్టీకి చెందిన దళిత వర్గానికి చెందిన వ్యక్తితో తనపై ఫిర్యాదు చేయించారని ఇటువంటి వాటికి భయపడే వ్యక్తిని కాదన్నారు.. రాజకీయంలో అడుగు పెట్టే ముందే నిర్ణయించుకున్నానని ఇటువంటి కేసులకు భయపడే వ్యక్తిని కానని రాజకీయంలో నిజాయితీగా ఉంటానని అక్రమ సంపాదన ముఖ్యంగా నియోజకవర్గ ప్రజల ఉసురు పోసుకునే లక్షణం తనది కాదన్నారు. మీరు ఎన్ని కేసులు పెట్టుకున్న నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం న్యాయపోరాటం చేస్తానన్నారు. అధికారులు సైతం న్యాయబద్ధంగా వారి విధులను నిర్వహించాలని కేవలం కొందరి మెప్పుకోసం అధికార దుర్వినియోగానికి పాల్పడితే వాటిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామంటూ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, మూడమంచు బాల గురవయ్య,మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, జడ్పిటిసి కోఆప్షన్ నెంబర్ సయ్యద్ సాబీర్ బాషా,జబీవుల్లా, సర్పంచులు సత్యనారాయణ రెడ్డి ,సుబ్బారెడ్డి, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలానికి సీ ప్లేన్ ఏర్పాటు అదృష్టంగా భావిస్తున్న

మొదటి పేజీ తరువాయి

సమావేశంలో ఆయన మాట్లాడుతూ పౌర విమానయాన సంస్థ ద్వారా ప్రజలకు మంచి రవాణా సౌకర్యం కల్పించాలనిభావిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మొట్టమొదట విజయవాడ నుండి శ్రీశైలంకి సీ ప్లేన్ ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.అనేక ప్రాంతాల నుండి జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలానికి సీప్లేన్ ద్వారా వచ్చి పోయే అవకాశం ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. భవిష్యత్తులో యాత్రికులు సి ప్లేన్ ద్వారా శ్రీశైలం రావచ్చని సూచించారు. సమావేశంలో పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు,నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, శ్రీశైలం ఎమ్మెల్యేబుడ్డా రాజశేఖర్ రెడ్డి, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పాతాళ నాగేశ్వర స్వామిని దర్శించుకున్న ఒంగోలు ఎకెవికె విద్యార్థులు





అగ్ని న్యూస్,గిద్దలూరు(నవంబర్ 09) : పట్టణం లోని చారిత్రక పాతాళ నాగేశ్వర స్వామిని ఒంగోలు పట్టణానికి చెందిన ఏకెవికె కళాశాల విద్యార్థులు దర్శించుకున్నారు. విహారయాత్రలో భాగంగా శనివారం ఉదయం గిద్దలూరు చేరుకుని దేవాలయంలో స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈసందర్భంగా దేవాలయం ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ దుర్భాక అనిల్ శాస్త్రి విద్యార్థులకు దేవాలయం పౌరాణిక, చారిత్రక విశేషాలను, భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు, ఆధ్యాత్మిక గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమం లో సమరసతా సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ ఎస్.వి.కృష్ణారావు, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, కళాశాల సిబ్బంది రవీంద్రారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.


## యూనిఫాం వేసుకు రాలేదని విద్యార్థి ని చితక బాదిన టీచరమ్మ



అగ్ని న్యూస్,గిద్దలూరు(నవంబర్ 09): పట్టణంలో ఒక పాఠశాల లో స్కూల్ యూనిఫామ్ వేసుకు రాలేదని విద్యార్థులపై అగ్రహంతో టీచరమ్మ చితకబాదిన వైనం ఇది.స్కూల్ యూనిఫామ్ ధరించకుండా వచ్చిన విద్యార్థులను, చూసి ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాతలు పడేలా కొట్టడంతో వివాదాస్పదమైంది.అంతటితో ఆగకుండా శాంపు-2 పరీక్ష రానివ్వకుండా పాఠశాల గేటు బయట ఎండలో నిలబెట్టారుఅని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

## కమనీయం గా శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణం





అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 09): గుండ్లకమ్మ నది సమీపంలో గల శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు స్వామి వారి జన్మ నక్షత్రమైన శ్రవణ నక్షత్ర సందర్భంగా స్వామివారికి మాస కల్యాణోత్సవము జరిగినది. 25 జంటలు కళ్యాణ ఉభయ దాతలుగా వ్యవహరించారు. సుమారు 350 మంది భక్తులు అందరికీ కమిటీ వారు కూడా అన్న ప్రసాదము ఏర్పాటు చేయడమైనది.కోటి సోమవారాలు కనుక విశేషమైన పర్వదినం సందర్భంగా సుమారు ఒక వెయ్యి మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.




## పెట్టుబడి రాయితీలు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 09):పెండింగ్ లో ఉన్న పంటల భీమా, పెట్టుబడి రాయితీలు విడుదల చేసి కష్టాలలో ఉన్న రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన మార్కాపురం సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశానికి తురగా ఏడుకొండలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 2022- 23, 2023 -24 సంవత్సరాలలో ఖరీఫ్, రబీ పంటలు సాగు చేసిన రైతులలో కరువు, అధిక వర్షాల వలన పంట నష్టపోయిన వారిని ప్రభుత్వం గుర్తించింది అన్నారు. కానీ నేటి వరకు వారికి రావలసిన పంటల భీమా అందలేదని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్లో ఉన్న ఈ రాయితీని నేటి ప్రభుత్వం రైతులకు ఇవ్వడం లేదన్నారు. ఆరుగాలం శ్రమించి పంట కోల్పోయిన వారిని చట్ట ప్రకారం ఆదుకోవాల్సిన ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని చెప్పారు. అలాగే జిల్లాలో 2023- 24 రబీ సీజన్లో కరువు వలన జిల్లాలో 29 713 హెక్టార్లలో వేసిన 36147 మంది రైతులు నష్టపోయారని వారికి ఇవ్వాల్సిన పెట్టుబడి రాయితీ 29 కోట్ల 39 లక్షల రూపాయలు నేటికీ విడుదల చేయకపోవడం అన్యాయమని చెప్పారు. 2024 ఖరీఫ్ సీజన్లో సెప్టెంబర్ నెలలో అధిక అధిక వర్షాల వలన జిల్లాలో 5020 హెక్టార్లలో వేసిన ఆరు రకాల పంటలు దెబ్బతిని 7468 మంది రైతులకు 7 కోట్ల12 లక్షల రూపాయలునష్టం వాటినట్లు వ్యవసాయశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపారని కానీ ఇంతవరకు వారికి పెట్టుబడి రాయితీ మంజూరు చేసి ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడం సరికాదన్నారు. ఈ సీజన్లోనే 11 మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయని జిల్లా అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తే ఒక్క మండలాన్ని కూడా కరువు మండలాగా ప్రకటించకపోవడం శాస్త్రీయం కాదన్నారు. ఇప్పటికైనా పునర్విచారణ జరిపి ఈ 11 మండలాలను కరువు మండలాలుగా గుర్తించి పంటలు వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ను నిలిపివేసిందని చెప్పారు. ఎన్ని కారణాలరీత్యా నేడు వ్యవసాయంలో నిమగ్నమైన రైతులు పెట్టుబడి కి డబ్బులు లేక, రావలసిన ప్రభుత్వ సహాయం అందక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దోపిడీ బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు చట్ట ప్రకారం రావలసిన పెట్టుబడి రాయితీ, పంటలబీమా లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండలంలో స్థానిక అధికార పార్టీ నేతలు అసైన్డ్ భూములను కాజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను గుర్తించి భూమిలేని వ్యవసాయ కార్మికులకు పంపిణీచేయాలని డిమాండ్ చేశారు. భూముల ఆన్లైన్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని కోరారు.సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి సభ్యులు డి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు డీకేఎం రఫీ మాట్లాడుతూ కార్మిక,కర్షకులు సంఘటితమై వారి సమస్యల పరిష్కార సాధనకై పోరాడాలని కోరారు. సమావేశంలో సిపిఎం నాయకులు అడివయ్య, తిరుపతయ్య, శేషయ్య, రాజశేఖర్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ను కలిసిన ఆటోనగర్ యూనియన్ సభ్యులు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 09): పట్టణం లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల ప్రహరి గోడకు ఆనుకుని గత 18 సంవత్సరాలుగా వివిధ రకాల పని వారు మెకానిక్, ఎలక్ట్రీషన్స్, చేతివృత్తి వారి బంకులు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే ప్రహరీ గోడ కట్టాలని వారిని వైద్యశాల అధికారులు తక్షణమే ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడంతో వారు ఎక్కడికి పోవాలని వారు వారి కుటుంబాలు జీవనం కష్టం అవుతుందని ఎమ్మెల్యే కు తెలిపారు. అంతేగాక వారికి ప్రత్యామ్నాయం స్థలం చూపించాలని లేకపోతే అక్కడ 60 కుటుంబాలు రోడ్డున పడతాయని వారికి ఆటోనగర్ లా స్థలం కేటాయించి వారిని ఆదుకోవాలని యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ను కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ స్పందించి అధికారులతో మాట్లాడి వారికి తగు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.

## ఓటర్ల చేర్పులు మార్పుల పై స్పెషల్ డ్రైవ్



అగ్నిన్యూస్,కొనకనమిట్ల( నవంబర్ 09): ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై చేపట్టిన స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా కొనకనమిట్ల తహసిల్దార్ ఆవుల సురేష్ మండలంలోని పెదారికట్ల, చిన్నారికట్ల, గరిమినపెంట, గొట్లగట్టు గ్రామాల పరిధిలోని బి ఎల్ ఓ లను శనివారం సందర్శించడం జరిగింది. ఈ నెలలో స్పెషల్ క్యాంపెయిన్ డే 9,10 వ తేదీలు 23 ,24 తేదీలలో జరుగునని, ఆయా రోజుల్లో బి ఎల్ ఓ లు వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. అర్హులైన వారు ఫామ్ 6 తో కొత్త ఓటు నమోదు చేసుకోవచ్చుని, ఓటర్ లిస్టు నందు పేరు తప్పులు ఫోటో తప్పులు డేట్ అఫ్ బర్త్ సవరణలు ఇలాంటివి సవరణలు చేసుకోవటానికి ఫామ్ 8, ఓటు తొలగింపుకు ఫార్మ్ 7 తీసుకుంటారని తెలిపారు. బి ఎల్ వో లు స్పెషల్ క్యాంప్ రోజు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు తూచా తప్పకుండా పోలింగ్ స్టేషన్ నందు ఉండాలని బిఎల్వోలకు తహసిల్దారు సూచించారు. తహసిల్దార్ వెంట ఆపరేటర్ వినోద్ ఉన్నారు.

## వజ్రోత్సవ వేడుకలకు పునాది 1988-1989 ఎస్ ఎస్ సి బ్యాచ్



అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 09): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1949లో స్థాపించి 75 సంవత్సరములు పూర్తయిన పిదప నిర్వహించిన వజ్రోత్సవ వేడుకలలో భాగంగా 1988-89 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులచే అద్భుతమైన డైనింగ్ హాల్ నిర్మాణము, స్టీల్ టేబుల్స్ బహుకరణ, భోజనశాల గ్రానైట్ తో సుమారుగా 5 లక్షల 20 వేలకు పైగా రూపాయలతో ఆధునీకరించి తోటి పూర్వపు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. ఆగస్టు 4 న ఫ్రెండ్షిప్ డే ఉత్సవాలలో భాగంగా మొట్టమొదట 1988-89 బ్యాచ్ విద్యార్థులతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలకు పునాది వేయడం జరిగింది. 2012 నుంచి ఇప్పటివరకు 13 సంవత్సరములు దిగ్విజయంగా పాఠశాల సేవలో పాఠశాల మౌలిక సౌకర్యాల కల్పనలో పాఠశాల విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ రూపేనా ఆర్థిక సహాయం అందించడంలో, 36 వేల రూపాయలతో వాటర్ ట్యాప్స్ నిర్మాణం చేయడంలో, 20 వేల రూపాయలతో స్టడీ మెటీరియల్, ప్రొజెక్టర్ విద్యార్థులకు బహుకరించడం తోపాటు పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్ వంటి మౌలిక వసతులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు 1988-89 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థుల యొక్క సమిష్టి కృషి ఫలితం అని ఆ బ్యాచ్ విద్యార్థినీ, విద్యార్థులు తెలియజేశారు. మా 1988 -89 బ్యాచ్ సమన్వయకర్త పెరుమాళ్ళ. కోటి మోహన్ అనేక బ్యాచ్ పూర్వ విద్యార్థులకు మార్గ దర్శకత్వం చేసి పాఠశాల అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించుటలో తగు సూచనలు ఇవ్వడంలో ముందుండి సమన్వయంతో మా స్నేహితుల యొక్క కలయకను నిర్విరామంగా పాఠశాలను అభివృద్ధి పరచడానికిమేమందరం భాగస్వాములు కావడం జరిగిందన్నారు.ఇంతటి మహోన్నతమైన అభివృద్ధి కార్యక్రమానికి పాఠశాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించడంలో మా బ్యాచ్ విద్యార్థులైన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ యు ఎస్ ఎ గాయం. శ్రీనివాసరెడ్డి భోజన శాల ప్రాంగణం, మాజి మండలాధ్యక్షులు గాయం. శ్రీనివాసరెడ్డి గ్రానైట్, పమిడిపాటి. భక్త వత్సలం సాఫ్ట్వేర్ ఇంజనీర్, కెనడా , చింతల చెర్వు బాలనాగిరెడ్డి హైదరాబాద్ సేవలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాయం. శ్రీనివాసరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, భవనం. శ్రీనివాసరెడ్డి, దొండేటి. వెంకటేశ్వర్లు, కొప్పుల. వెంకటేశ్వరరెడ్డి, గాలెయ్య, అరవీటి సుబ్బయ్య, నాగేశ్వరరావు, సత్యనారాయణ, మాలపాటి. ఆదినారాయణ రెడ్డి, దేవిరెడ్డి. ఆంజనేయరెడ్డి, చలమారెడ్డి, బ్రహ్మయ్య, నాసరయ్య, వెంకటేశ్వర్లు, షేక్.సత్తార్, తదితరులు 30 మంది పైగా పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలి



- ప్రజా సంక్షేమ కోసమే తొలగింపు
- నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాసు

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 09):నగర పంచాయతీ పరిధిలో ఇటీవల కాలంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు కొంతమంది వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా డ్రైనేజీ కాలువలు ఆక్రమించుకొని ఆక్రమణ బంకులను షెడ్డులను ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాసు మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య, డ్రైనేజీ సమస్య కారణంగా అధికారులు హద్దులు గుర్తించి నోటీసులు కూడా జారీ చేశారని, ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల సౌకర్యార్థం కోసం వారి సంక్షేమం కోసం ఆక్రమణలను తొలగిస్తున్నామని ఆయన తెలిపారు. ఈనెల 12వ తేదీతో గడువు ముగిస్తుందని ఆక్రమణదారులు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలని లేకుంటే 13వ తేదీ అనగా బుధవారం నగర పంచాయతీ సిబ్బందిచే తొలగించే చర్యలు తీసుకుంటామని నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాసు తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# బీజేపీ క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం



అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్9): పట్టణ బీజేపీ ఆఫీస్ లోపట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ మరో ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా నంద్యాల పట్టణ జనరల్ సెక్రటరీ చల్లా మధు పాల్గొనడం జరిగింది. ఈ కార్య క్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభం అయిన సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయ వంతం చేయడం లో ప్రతి భారతీయ జనతా పార్టీ నాయకుడు,కార్య కర్త కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్య క్రమం లో జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా ఒ బి సి ప్రధాన కార్యదర్శి బాదుల్ల, ఒ బి సి కార్య వర్గ సభ్యులు వీర చక్రము,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,సీనియర్ నాయకులు చంద్ర మోహన్ పాల్గొన్నారు.

# కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డెవోప్స్ పై వర్క్ షాప్





అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 09): స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ , ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ నాలుగవ సంవత్సరపు విద్యార్థినీ విద్యార్థులకు రెండు రోజుల పాటు డెవోప్స్ ( హ్యాండ్సమ్ ఎక్స్పీరియన్స్ )పై వర్క్ షాప్ నిర్వహించినట్లు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య తెలిపారు. ఈ వర్క్ షాపునకు ప్రముఖ సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ ప్రమోద్ కే, శివప్రియ జి, శ్రీధర్ సి పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు గిట్టు, అజూర్ డెవాప్స్, అజూర్ క్లౌడ్, టెర్రఫామ్, డాకర్ గురించి తెలిపారు. ఈ వర్క్ షాప్ లో కంప్యూటర్ సైన్స్ విభాగపు అధిపతి డాక్టర్ జెవి అనిల్ కుమార్,ఆర్టిఫిషల్ అండ్ మేషన్ లెర్నింగ్ అధిపతి ఏ. అమృతవల్లి, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ అధిపతి డాక్టర్ ఏ రంగనాయకులు వర్క్ షాప్ లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహా సత్సంగానికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని ఆహ్వానించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు




అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్9): ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ నిర్వహిస్తున్న మహాసత్సంగానికి శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని కలిసి ఆహ్వానం పలికారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో మహా సత్సంగానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి, పాలుగుల్ల పురుషోత్తం రెడ్డి లు కలిసి ఆహ్వాన పత్రిక అందచేశారు. విజయవాడ లోని బబ్బూరి గ్రౌండ్స్ పున్నమి ఘాట్ భవానిపురం నందు జరిగే మహా సత్సంగం లో పాల్గొనాలని కోరారు. ఎమ్మెల్యే మత్తుముల అశోక్ రెడ్డి చేతుల మీదుగా గోడ పత్రిక విడుదల చేశారు. ఈ మహా సత్సంగం ఈ నెల 13వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమవుతుందని ముఖ్య అతిథులుగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆధ్యాత్మికవేత్త పరమ పూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ హాజరవుతున్నారని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్స్ బి యస్ నారాయణరెడ్డి, పాలుగుల్ల పురుషోత్తం రెడ్డి లు తెలిపారు. గిద్దలూరు పట్టణ, చుట్టు పరిసర ప్రాంత ప్రజలు మహా సత్సంగంలో పాల్గొని సత్సంగము గానము జ్ఞానము, ధ్యానము లో పాల్గొని తరించి రవిశంకర్ గురూజీ ఆశీర్వాదాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమములో అర్ధవీడు తిరుపతిరెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు పాల్గొన్నారు.



ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# వ్యభిచార గృహం పై పోలీసుల దాడి



అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్9): కొప్పువారి వీధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఒక ఇంటిమీద పోలీసులు దాడి చేసి వ్యభిచార నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకులు బోయ నాగరాజు, సాలమ్మ లను అలాగే ఇద్దరు విటులు, ఇద్దరు మహిళల ను అదుపులోకి తీసుకున్నారు. వ్యభిచార నిర్వహికుల మీద గిద్దలూరు అర్బన్ సిఐ కే సురేష్ కేసు నమోదు చేశారు.

# పోలింగ్ బూత్ లను ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు



అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్9): భారతీయ ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు జరుగుచున్న స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2025 లో భాగంగా నిర్వహించుచున్న స్పెషల్ క్యాంపెయిన్‌ను కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని పలు పోలింగ్ బూత్ లను గిద్దలూరు తహశీల్దారు ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని కృష్ణంశెట్టి పల్లిలోని యం పి యు పీ స్కూల్ నందు పోలింగ్ బూత్ 171, 172, 173, 174, 175, 176 గిద్దలూరు బాయ్స్ హైస్కూల్, ముండ్లపాడు లోని యం పి యు పీ స్కూల్ లోని పోలింగ్ స్టేషన్ లలో ఆకస్మిక తనిఖీ చేసి సంభందిత బూత్ లెవెల్ అధికారులకు వారు నిర్వర్తించాల్సిన విధుల గూర్చి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసియున్నారు.



# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఎంపిక



అగ్ని న్యూస్,గిద్దలూరు(నవంబర్ 09): మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పొదిలికొండ పల్లెలో హిందీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసింది. వీరు యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించి తద్వారా తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాల భౌతిక, మౌలిక సదుపాయాలకు ఖర్చు చేస్తున్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించి జాతీయస్థాయి పోటీ పరీక్షలను వ్రాపిస్తున్నారు.40మంది విద్యార్థులు జాతీయ ఉపకార వేతనానికి ఎంపిక కావడంలో ప్రధానపాత్ర పోషించారు.హిందీ సబ్జెక్టులో ఎస్.ఆర్.పి, డి.ఆర్.పీ, కాంప్లెక్స్‌సెక్రటరీగా, హిందీ పాఠ్య పుస్తకాల రచయితగా, కొశ్చన్ పేపర్ సెట్టింగ్ కార్యక్రమంలో, రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు, సెమినార్ మరియు వర్క్ షాపులకు హాజరవుతున్నారు.గత 15 సంవత్సరాల నుంచి 10.వ తరగతి హిందీ విషయంలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు.విద్యార్థులకు అత్యాధునిక బోధన ఉపకరణాలను ఉపయోగించి విద్యాబోధన చేస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు సొంత నిధులతో రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు .ప్రభుత్వం అమలు చేయు కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొంటున్నారు. మార్కాపురం డివిజనల్ బయోమెట్రిక్ నోడల్ ఆఫీసర్, ఈ- హాజర్ మండల నోడల్ పర్సన్ గా, ఐఎఫ్పీ నోడల్ పర్సన్ గా, డీ.సీ.ఆర్ నోడల్ పర్సన్ గా, వి.సి.ఆర్ నోడల్ పర్సన్ గా , ఎన్. ఎమ్.ఎమ్. ఎస్ నోడల్ టీచర్ గా, మోటివేషనల్ స్పీకర్ గా, మండల మానిటరింగ్ టీం లీడర్ గా విధులు నిర్వర్తిస్తూ ఎంతోమంది ఉపాధ్యాయులకు మార్గదర్శకులుగా ఉంటున్నారు. తన వృత్తి ధర్మాన్ని పాటిస్తూ సమాజ సేవ మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. ప్రత్యేకంగా బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. పేరెంట్స్ కమిటీలో ఎక్స్- అఫిసియో మెంబర్ గా ఉంటూ పాఠశాల అభివృద్ధిలో కమిటీ సభ్యులు క్రియాశీలకంగా పాల్గొనే విధంగా చూస్తున్నారు. రెడ్ క్రాస్ మెంబర్ గా క్రియాశీలక పనులు చేస్తున్నారు. పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్ యూనిట్ స్థాపించి విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక సేవా , సాంస్కృతిక అంశాల పట్ల పూర్తి అవగాహన కల్పిస్తున్నారు. వీరి దగ్గర శిక్షణ పొందిన విద్యార్థులు హిందీ ఉపాధ్యాయులుగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులుగా పనిచేస్తున్నారు. వీరి సేవలు గుర్తించి జాతీయ మరియు రాష్ట్రస్థాయి స్వచ్ఛంద సంస్థలు చాలా అవార్డులను ప్రధానం చేసింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, ఆచార్య, విశ్వగురు, సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత సాఫల్య అవార్డు, మహాత్మా గాంధీ పీస్ అవార్డ్, భారత్ రాజశ్రీ, మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డ్, గురు బ్రహ్మ అవార్డు,మదర్ థెరిసా సేవా పురస్కార్,ఆదర్శ ఉపాధ్యాయ, గౌరవ డాక్టరేట్, సర్వేపల్లి పురస్కార్,ఆంధ్ర సేవారత్న పురస్కార్ మొదలైన అవార్డులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన డాక్టర్ మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ తాను రాచర్ల మండలంలోని యడవల్లి గ్రామంలో పాఠశాల విద్య అభ్యసించే సమయంలో ఆనాటి ఉపాధ్యాయుల నైతిక విలువలతో కూడిన విద్యాబోధనే తాను టీచరుగా, సామాజిక సేవకుడిగా తీర్చిదిద్దిదని, తన గురువులందరినీ గుర్తు చేసుకున్నారు. ఈ అవార్డుకు అప్లై చేయించి, మార్గదర్శకత్వం ఇచ్చినటువంటి తన సహోపాధ్యాయులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు రావడం తనకు ఆనందాన్ని కలిగించిందని, తన బాధ్యతను పెంచిందన్నారు.



# ఫైళ్ల దహనం కేసులో సీఐడీ దూకుడు

(అగ్ని ప్రతినిధి, అమరావతి) ఏపీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి అత్యంత ముఖ్యమైన అనుచరుడు గా ఆర్డీవో మురళి వ్యవహరించారు. ఈయన హయాం లోనే, ఫోర్జరీ సంతకాలతో వైసీపీ ప్రధాన నాయకులు పేదల నుంచి బలవంతంగా కొనుగోలు చేసిన భూములను ఫ్రీ హెూల్డ్ జాబితాలో ఎక్కించడం లో ఆర్డీవో మురళి కీలక పాత్ర పోషించారనే అనుమానాలు వ్యక్తమయ్యాయి.మదనపల్లి సబ్ కలెక్టరేట్ లో ఫైళ్ల దహనం కేసు ఎంతటి దుమారం రేపిందో అందరికీ తెలిసిందే. ఈ కేసును ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. మరోవైపు మదనపల్లి సబ్ కలెక్టరేట్‌లో పైళ్ల దహనం కేసు విచారణలో సీఐడీ అధికారులు దూకుడు పెంచారు. ఫైళ్ల దహనం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న పూర్వపు ఆర్డీవో మురళికి చెందిన నివాసాలలో ఈరోజు (శనివారం) ఏసీబీ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మదనపల్లి పట్టణంలోని ప్రశాంత్ నగర్‌లోని మురళి నివాసంతో పాటు, తిరుపతిలో ఆయన కుమారుడుని వసిస్తున్న ఇంటిలోను ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ఫ్రీ హెూల్డ్ భూములను నిషేధిత జాబితాలో నుంచి తొలగించడంలో మురళి కీలక పాత్ర పోషించారనే అభియోగాలు ఉన్నాయి.

# స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ గా జీవీ రెడ్డి



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)మండలంలోని బుడిజెర్ల గ్రామానికి చెందిన జీవీ రెడ్డి ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్ గా ఎంపికయ్యారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా 59 మందికి పలు కార్పొరేషన్ల చైర్మన్లు గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియామకం చేశారు. ప్రకాశం జిల్లా నుంచి నలుఇురికి అవకాశం ఇవ్వఇ, వారిలో జీవి రెడ్డి ఒకరు. జీవి రెడ్డి, హైదరాబాద్ లో ఉంటూ చార్టెడ్ అకౌంటెంట్ గా పనిచేస్తున్నారు. టీడీపీ అధికార ప్రతినిధి గా వ్యవహరిస్తున్నారు. జీవి రెడ్డి కి రాష్ట్ర స్థాయిలో కార్పోరేషన్ చైర్మన్ గా రావడం పట్ల ఆయనమిత్రులు, కుటుంబ సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)